| | |
|---|---|
| **Date:** 20.2.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 7 | **Edition:** Hyderabad |
| **Headline:** Health Insurance Jargons Demystified | |

## ఆరోగ్య బీమా పదజాలం

# సులభంగా అర్థం చేసుకోండిలా!

వివరించిన బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ హెల్త్ క్లెయిమ్స్ హెడ్ భాస్కర్ నెరూర్‌కర్

**న్యూఢిల్లీ :** ఆరోగ్య బీమా పాలసీలకు సంబంధించిన పదజా లం సామాన్యులకు ఒక పట్టాన అర్థం కాదు. సాంకేతిక పరిధి, చట్టబద్ధమైన అంశాలతో ముగిపడివుండడంతో బీమా నియమాలను వివరంగా అర్థం చేసుకోవడం కాస్తంత క్లిష్టంగానే ఉంటుంది. పైగా నియమనిబంధనలు, బీమాకు సంబంధించిన పదాలు సామాన్యులకు అర్థమయ్యే రీతిలో లేకపోవడంతో ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయి. బీమా పాలసీల గురించి అవగాహన కల్పించే అంశంలో ఈ పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్నాయి. అయితే పాలసీపై అవగాహనపూర్వక నిర్ణయాలను తీసుకునేందుకు వీలుగా ఆరోగ్య బీమా నియమాలను బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ హెల్త్ క్లెయిమ్స్ హెడ్ భాస్కర్ నెరూర్‌కర్ అర్థమయ్యేలా వివరించారు. సర్వసాధారణంగా వినియోగించే పదాలు, వాటి వివరణలు తెలుసుకోండి.

**కో-పేమెంట్**

బీమా చేయించుకునే వ్యక్తి, బీమా చేసే కంపెనీ మధ్య క్లెయిమ్ డబ్బులో ముందుగా నిర్వచించిన శాతం మేర పంచుకోవడాన్ని కో-పేమెంట్‌గా పేర్కొంటారు. హెల్త్ పాలసీలను కొనుగోలు చేసేటప్పుడు ప్రీమియంలను తక్కువ చేసుకోవడంలో ఇది సహాయపడుతుంది.

**డిడక్టిబుల్**

ఆరోగ్య బీమా ప్లాన్ తీసుకునే ముందు బీమా తీసుకునే వ్యక్తి భరించాల్సిన నిర్దిష్ట మొత్తాన్ని డిడక్టిబుల్ ఉదహరిస్తుంది. మిగిలిన బ్యాలెన్స్ విషయంలో పాలసీ ప్లాన్ బాధ్యత వహిస్తుంది.

**డే కేర్ ట్రీట్‌మెంట్**

ఒక ఆసుపత్రిలో లేదా డే కేర్ సెంటర్‌లో చేరిన తర్వాత 24 గంటల కంటే తక్కువ సమయంలో చేసే వైద్య చికిత్స లేదా శస్త్రచికిత్స ప్రక్రియను డే కేర్ ట్రీట్‌మెంట్‌గా పిలుస్తారు. డే కేర్ ట్రీట్‌మెంట్లలో అవుట్ - పేషెంట్ల చికిత్సలు ఉండదు.

### క్యుమిలేటివ్ బోనస్(సీబీ)

ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరం.. ప్రీమియం ఎక్కువ కాకుండా బీమా చేయబడే అధిక మొత్తాన్ని మీకు సంపాదించిపెడుతుంది. మొదటి క్లెయిమ్ రహిత సంవత్సరంలో బీమా చేయబడిన మొత్తం 5 శాతం చొప్పున ఎక్కువ చేయబడుతుంది.తదుపరి ప్రతి క్లెయిమ్‌కు ఉచిత రెన్యూవల్ సగటున మరొక 10 శాతం చొప్పున గరిష్ఠ పరిమితి 50 శాతంగా ఉంది.

**గ్రేస్ పిరియడ్**

మీ బీమా ప్రీమియంలను సరైన సమయానికి చెల్లించడం మీరు మరచిపోతే దానిని చెల్లించడానికి బీమా చేసేవారు మీకు అదనంగా 30 రోజుల సమయం ఇస్తారు. దీనిని గ్రేస్ పిరియడ్ అంటారు.

### ప్రీ అండ్ పోస్ట్ హాస్పిటలైజేషన్ మెడికల్ ఎక్స్‌పెన్సెస్

రోగనిర్ధారణ పరీక్షలు, కన్సల్టేషన్ మొదలైన వాటికి ఆసుపత్రిలో చేరక ముందు భరించిన ఖర్చులను ప్రీ హాస్పిటలైజేషన్ మెడికల్ ఎక్స్‌పెన్సెస్ అని అంటారు. ఆసుపత్రిలో చేరిన తర్వాత భరించిన ఇలాంటి ఖర్చులనే పోస్ట్ హాస్పిటలైజేషన్ మెడికల్ ఎక్స్‌పెన్సెస్ అంటారు. వీటిలో అనుసరణ(ఫాలో-అప్) సమయంలో తీసుకునే మందులు, పరీక్షలు, ఫిజియో థెరపీ వ్యాయామాలు, డయాలిసిస్, కిమో చికిత్స మొదలైనవి ఉంటాయి. ఆసుపత్రిలో చేరక ముందు 30 నుంచి 60 రోజులను ప్రీ హాస్పిటలైజేషన్ వ్యవధి అని, ఆసుపత్రిలో చేరిన తర్వాత 90 నుంచి 18 రోజులు సాధారణంగా పోస్ట్ హాస్పిటలైజేషన్ అని పరిగణించబడుతుంది.

### పర్సనల్ యాక్సిడెంట్

పర్సనల్ పాలసీలు ప్రయోజనాలు అందించే పాలసీలు. ఇవి ప్రమాదానికి సంబంధించిన అంగవైకల్యం లేదా మరణం సంభవిస్తే ఏకమొత్తం(లంప్‌సమ్) డబ్బు చెల్లించబడుతుంది.

### పర్మెంట్ టోటల్ డిసెబిలిటీ(పీటీడీ)

బీమా చేయబడిన వ్యక్తి శాశ్వతమైన అంగవైకల్యం కారణంగా తదుపరి తను చేసే ఉద్యోగ స్వభావం గల అలాంటి ఉద్యోగాన్ని పొందలేకపోవడం, రెండు కాళ్లు, చేతులను తొలగించడం లేదా పూర్తిగా చూపుకోల్పవడం లాంటివి జరిగితే అప్పుడు క్లెయిమ్ పీటీడీగా వర్గీకరించబడుతుంది.

### పార్షియల్ డిసెబిలిటీ

బీమా చేయించుకున్న వ్యక్తి తన వృత్తిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పనులను నిర్వహించకుండా నివారించే, మరేదైనా వృత్తిని మొదలు పెట్టడం లేదా చేపట్టేలా మార్చివేసే అంగవైకల్యంగా దీనిని నిర్వహిస్తారు.

అయితే ఇక్కడ కూడా ఒక కాలు లేదా చేయి లేదా ఒక అవయవం నష్టపోవడాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావడానికి వీలుకాదు(ఇర్రివర్సిబుల్). పీపీడీ ఉదాహరణలు.. ఒక చేయి లేదా కాలు కోల్పోవడం లేదా ఒక కన్ను లేదా ఒకవేలు కోల్పోవడం మొదలైనవి.




### టెంపరరీ టోటల్ డిసెబిలిటీ లేదా టీటీడీ

ఎవరైనా ఒక గాయంతో బాధపడుతున్నప్పుడు, తాత్కాలికంగా అంగవైకల్యం సంభవించినప్పుడు చికిత్స తర్వాత గాయం లేదా ప్రమాదం ముందు లాగా ఆరోగ్యపరంగా మామూలు స్థితికి తిరిగి రాగలగడాన్ని టీటీడీగా ఉదహరిస్తారు. గాయం లేదా పరిస్థితి నుంచి వారిని మునుపటి స్థితికి తీసుకురావచ్చు.

### ఫ్రీ లుక్ పిరియడ్

పాలసీ డాక్యుమెంట్ అందుకున్న తేదీ నుంచి ప్రతి కొత్త ఆరోగ్య బీమా లేదా పర్సనల్ యాక్సిడెంట్ పాలసీదారునికి ఇవ్వబడే 15 రోజుల వ్యవధిని ఫ్రీ లుక్ పిరియడ్ అని పిలుస్తారు. ఈ సమయంలో ఒక ప్లాను అనుకూలమైనదా కాదా అని వినియోగదారుడు విశ్లేషించుకోవచ్చు. ఈ నిర్ధారించబడిన 15 రోజులలో పాలసీ అనుకూలమైనదనికాదని భావిస్తే దానిని రద్దు చేసుకోవచ్చు. ప్రీమియం తిరిగి మీకు వాపసు చేయబడుతుంది. అయితే బీమా చేసిన వారు పాలనా ఖర్చుల కింద కవరు చేయబడిన వ్యవధికి పాలసీదారుడికి ఛార్జ్ చేయవచ్చు.